నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శుక్రవారం 2 జనవరి 2026 పేజీలు 8





















## హ్యాపీ.. హ్యాపీగా..
# న్యూఇయర్ జోష్

- అంబరాన్నంటిన కొత్త సంవత్సరం వేడుకలు
- కేకులు కట్ చేసి సంబరాలు
- కిక్కిరిసిన ప్రజాప్రతినిధుల క్యాంపు ఆఫీసులు
- వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు
- కిటకిటలాడిన ఆలయాలు
- ఆనందోత్సాహాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం రాత్రి 12 గంటలు కాగానే సంబరాలు చేసుకున్నారు. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోషల్ మీడియా శుభాకాంక్షలతో పోటెత్తింది. ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, క్యాంపు కార్యాలయాలు న్యూ ఇయర్ విస్సెస్ చెప్పే వారితో కిక్కిరిసిపోయాయి. అలయాలకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. పోలీసు ఉన్నతాధికారులు ముందస్తు వ్యూహం ఫలించింది. ఇన్సిడెంట్ ఫ్రీ (జీరో యాక్సిడెంట్, జీరో డెత్)గా సంబరాలు ముగియడంతో హ్యాపీ న్యూ ఇయర్ అని ఆనందం వ్యక్తం చేశారు.

4,5 లో...











# మాజీ మంత్రి శిద్దా నివాసంలో న్యూ ఇయర్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో శిద్దా రాఘవరావు, యువ నాయకులు శిద్దా సుధీర్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు భారీగా తరలివచ్చారు. జ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఓఓ ఎమ్. శివరామ్ పవన్, ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ ఎమ్. శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాలను శిద్దా రాఘవరావు దంపతులకు వేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల నాయకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు ఉన్నారు. చీమకుర్తి ఎస్.కె.ఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులు శిద్దా సుధీర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ, చందోలు మణికంఠ, షేక్ గౌస్‌బాష గజమాలతో సత్కరించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, జలదంకి కృష్ణారావు అధ్వర్యంలో అద్దంకి, పామూరు, కందుకూరు, చీరాల, ఒంగోలు, చీమకుర్తి, తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ, మార్కాపురం, కందుకూరుకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు. సరస్వతి విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి, ఏఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ దంపతులు, శిద్దా పాండురంగారావు, కృష్ణసాయి గ్రానైట్ శిద్దా హనుమంతరావు, ఆపిల్ గ్రానైట్ శిద్దా సూర్యప్రకాశరావు, రంగమన్నార్, చలువాది హనుమంత రావు, గుప్తాస్ వీరబాబు, జిల్లా మైనింగ్ అధికారులు, హనుమంత్, హంస గ్రానైట్ చంద్ర, గ్రానైట్ వ్యాపారి రవిచంద్రన్, కరూర్ వైశ్య బ్యాంక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేసారు.





సూర్య
www.suryaa.com





## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కారంచేడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆయన క్యాంపు కార్యాలయం నందు కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, వైస్ ప్రెసిడెంట్ చౌదరి, నీటి సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, అనంతయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పర్చూరు నియోజకవర్గంలో సంక్షేమం అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ నూతన సంవత్సరంలో కూడా ఎమ్మెల్యే ఏలూరి సాకారంతో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 108 సంవత్సరాల బామ్మకు పుట్టినరోజు వేడుకలు

కారంచేడు, మేజర్‌న్యూస్: పెద్దలకు నమస్కరించినప్పుడు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించమని దీవిస్తారు. అయితే మారిన జీవన విధానం, అలవాట్లతో ఇప్పుడు నూరేళ్ళు జీవించే వారు అరుదుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో కారంచేడు గ్రామానికి చెందిన నక్కల సుబ్బులు సెంచరీ దాటిపోయి 108 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు గురువారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నక్కల సుబ్బులకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు 9 మంది మనవాళ్లు మనవరాలు ఉన్నారు. 108 ఏళ్ల వయసులోనూ ఇతరులపై ఆధారపడకుండా తన పని తాను చేసుకుంటూ ఆరోగ్యంగా జీవిస్తుంది. నక్కల సుబ్బులు పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు పండగలగా జరుపుకున్నారు. సమయానికి తింటూ కష్టపడి పని చేస్తే జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని నక్కల సుబ్బులు తన అనుభవాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు.



## ప్రజల సుఖసంతోషాలే నూతన సంవత్సర సంకల్పం

### - కేక్ కట్ చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందరరేగా టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కేకు తినిపించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలి. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే సంవత్సరం కావాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, కెవిఆర్, బైరెడ్డి జయరామిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, పూనాటి వెంకటేశ్వర్లు,రాయవరపు రంగయ్య, కావేరి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ





చీరాల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన వేడుకల్లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కు అధికారులు, ప్రజలు, కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే నూతన సంవత్సరం 2026 ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆయన హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు అభినందనలు తదితరులు తెలిపారు.

## బీసీ బంధు శంకరరావుకు ఘన సత్కారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని బొర్రావారిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ బంధు కేసన శంకరరావును గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గజమాలలు, శాలువాలు, బొకేలు అందజేస్తూ ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు సాగించిన ఉద్యమాలు చిరస్థాయిగా నిలిచాయని పలువురు బీసీ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా కేసన శంకరరావు మాట్లాడుతూ బీసీ ఉద్యమాల ఫలితంగానే కేంద్రం జనగణనతో పాటు కులగణనకు సిద్ధమవుతోందన్నారు. బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన చేపట్టాలని, జనాభా దామాషా మేరకు చట్టసభలు, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేసన నాగముత్యాలమ్మ, ఎంపీటీసీ బొర్రా గుడారంకమ్మ, సురేంద్ర, రామకృష్ణ, కాగితాల సుబ్బారావు, జుజ్జువరపు సురేష్, చింతల ప్రసాద్, అనగాని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## భావన్నారాయణ ఆలయంలో ఎమ్మెల్యే

బాపట్ల మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం బాపట్ల పట్టణంలోని శ్రీ క్షీర భావన్నారాయణ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేను శాలువా కప్పి వారిని సన్మానించారు.

## రెండు యకరాల వరికుప్ప దగ్ధం: రూ 60 వేల ఆస్తి నష్టం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామానికి చెందిన కవులు రైతు కు చెందిన రెండు యకరాల వరికుప్ప దగ్ధమైంది. గ్రామంలోని దళిత వాడకు చెందిన కసుకుర్తి దుర్గారావు గత 18 సంవత్సరాల నుండి ఓ రైతు పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటిం చడంతో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వరి కుప్ప కాలిపో వడంతో తనకు 60 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు,కనపర్తి రమేష్,డొక్కు శ్రీనివాసరావు, కుంచె వెంకటేశ్వరరావు, కసుకుర్తి సాంబయ్య, సువా బాబురావు,కసుకుర్తి బుల్లియ్య,కామాల జైపాల్,పప్పుల ఇర్మియ తదితరులు దగ్ధమైన వరికుప్పను పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు బాధితుడు దుర్గారావు తెలిపారు.



## డిప్యూటీ డైరెక్టర్‌ను కలిసిన డాక్టర్లు

రేపల్లె, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ రేపల్లే సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్. బి. నాంచారయ్య తెనాలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రేపల్లే మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్ , తుమ్మల పశు వైద్యాధికారి డాక్టర్ మీనాక్షిదేవి డిడి ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసియున్నారు.

## పువ్వాడి, యారవ, బొల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రజలకు శుభం చేకూర్చేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్లే ఏడాదిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గోస్ట్ రామారావు, గల్లా చెన్నయ్య, మార్నేని రామారావు, దయుండే శివశంకర్, నల్లబోతుల వెంకటేశ్వర్లు, రాయవరపు రంగయ్య, మోరుబో యిన నరసింహారావు, షేక్ ఖాజా రంతుల్లా, దేవరపు మాల్యాద్రి, మద్దిశెట్టి రమాదేవి, ఓరుగంటి సుబ్బమ్మ, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి స్వామిని కలిసిన విఘ్నేశ్వర రెస్టారెంట్ గంగయ్య

కొండేపి, మేజర్‌న్యూస్: పెద్ద కండ్లగుంట గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు విఘ్నేశ్వర రెస్టారెంట్ అధినేత మేడిద గంగయ్య గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ వయో వృద్దులు, వాలంటీర్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరంజయనేలు స్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు మంత్రి స్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పంగులూరు మండలంలో పర్యటిస్తున్నారని చిలకలూరిపేట క్యాంపు కార్యాలయ బాధ్యులు తెలిపారు. మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలోని కమ్యూనిటీ భవనాన్ని శుక్రవారం ఉదయం గం 9- 30 నిమిషాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. అనంతరం ఉదయం 10:30గంటలకు ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 147మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రజలకు,నాయకులకు, కార్యకర్తలను కలవడానికి అందుబాటులో ఉంటారని మంత్రి క్యాంప్ కార్యాలయ బాధ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్రకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంజూరు



పెద్దదోర్నాల, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ముక్కుఉగ్ర నరసింహారెడ్డిని పెద్ద దోర్నాల మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మంజూరు పూలమాలలతో శాలువలతో ఘనంగా గురువారం సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ బెల్లం నిర్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణకు గురువారం ఒంగోలులో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ నివాసంలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో కలిసి ఎంపీపీ బెల్లం నిర్మల నూతన సంవత్సర శుభాకాంక్షలు పుష్పగుచ్చాలతో తెలిపారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, జెఎస్డబ్ల్యూ ఎస్పీ సుబ్బారావుతో పాటు ఏవో నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శులు షేక్ షఫీ, కిషోర్, మౌనిక, మాధవి, టైపిస్ట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పామూరు ఎస్సైగా కట్ట అనూక్



పామూరు, మేజర్న్యూస్: పామూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా కట్ట అనూక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పొన్నలూరు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై పామూరుకు వచ్చి విధుల్లో చేరారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై కిషోర్ బాబు సెలవులో ఉండటంతో కట్ట నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఎస్సై కట్ట అనూక్ మాట్లాడుతూ పామూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. పామూరును శాంతియుతంగా భద్రతతో కూడిన పట్టణంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎస్సై కట్ట అనూక్ తెలిపారు.





# అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- మహిళలు రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం

చీమకుర్తి, మేజర్న్యూస్: నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని నంటాయి. 2026 సంవత్సరానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ కు తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య మరియు రెవెన్యూ సిబ్బంది పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి గృహంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును మారం వెంకారెడ్డి దంపతులు కట్ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ డైరీ, క్యాలెండర్‌ను మారం వెంకారెడ్డి ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో



కే.రాఘవేంద్ర కట్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,నాయకులు అభిమానులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్లో చీమకుర్తి సీఐ ప్రసాద్ నూతన సంవత్సర కేకే కట్ చేశారు. ఎస్సై ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు . కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహిళల రంగవల్లులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చంద్రశేఖర్



టంగుటూరు మేజర్న్యూస్: టంగుటూరు మాజీ ఎంపీపీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దిన పత్రిక సమాజంలోని సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుటలో సూర్య దినపత్రిక ముందు ఉంటుందని తెలిపారు. సూర్య దినపత్రిక సమకాలీన రాజకీయాల విశ్లేషణలో తనదైన ముద్ర వేసుకుని పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. రోజురోజుకు సూర్య దినపత్రిక ప్రజల ఆదరణతో అభివృద్ధి పొందుతూ ప్రధాన పత్రికలతో పోటీబడుతూ తిరుగులేని పత్రిక చరిత్ర తిరగరాసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావి బ్రహ్మయ్య, గ్రామఉపసర్పంచ్ కామని వెంకట్రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రార్థనా మందిరాల్లో న్యూ ఇయర్ వేడుకలు

టంగుటూరు, మేజర్న్యూస్: మండలంలోని అన్ని ప్రార్థన మందిరాలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక వాక్య కూడికలను ఏర్పాటు చేసి న్యూ ఇయర్ వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక వాక్య కూడికలకు విశ్వాసులు పాల్గొని సంఘ కాపరుల ద్వారా నూతన సంవత్సర సందేశాన్ని విన్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరులు మాట్లాడుతూ ప్రాచీన స్వభావాన్ని వదిలివేసి నవీన స్వభావాన్ని ధరించుకొని ప్రభువుకి నమ్మకంగా, విశ్వాసంగా, భయభక్తులతో ఆత్మీయంగా జీవించి నిరీక్షణ కలిగి పరలోక రాజ్యానికి వారసులుగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వాసుల ఆలపించిన స్తుతి గీతాలు సంఘస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండలంలోని అనంతవరం గ్రామంలో యెహోవా నిస్సి ప్రార్థన మందిరం దైవ సేవకులు కసుకుర్తి శ్యాంబాబు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని 18 గ్రామాలలో గల ప్రార్థన మందిరాలలో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక వాక్య కూడికలు ఘనంగా జరిగినవి.

## ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర సంబరాలు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సింగారావు కు వీఆర్వోలు, మండల నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాసిల్దార్ సింగారావు నూతన సంవత్సర కేకును కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూపరాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు, నాయకులు ఎంపీడీవో స్వరూప రాణి కీ పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## పువ్వాడి వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సర శుభాభినందనలు

పామూరు, మేజర్న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టిడిపి మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుకు పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం పువ్వాడి క్యాంపు కార్యాలయంలోని శేష మహల్ థియేటర్ ప్రాంగణంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి మండల సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాయవరపు శ్రీకాంత్ హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి పువ్వాడి వెంకటేశ్వర్లు చేసిన సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. భవిష్యత్తులో పార్టీకి ఆయన మార్గదర్శనం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి పటిష్టతే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం పార్టీకి, ప్రజలకు శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కందులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని గురువారం మార్కాపురంలోని ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు కలిసి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డినీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పలపాడు సొసైటీ చైర్మన్ ఉలవ గోపి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ముని శీను పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పంగులూరు, మేజర్న్యూస్:మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 31 తారీకు అర్ధరాత్రి 12 గంటలకు భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. నూతన సంవత్సర కేకులను కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పంగులూరులో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చిన్నారులు కేసును కట్ చేసి కేరింతలతో శుభాకాంక్షలు తెలుపుకుంటూ గురువారం సందడి చేశారు. నూతన సంవత్సర సంద ర్భంగా మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



సూర్య www.suryaa.com












# హ్యాపీ.. హ్యాపీగా.. న్యూఇయర్ జోష్

- అంబరాన్నంటిన కొత్త సంవత్సరం వేడుకలు
- కేకులు కట్ చేసి సంబరాలు
- కిక్కిరిసిన ప్రజాప్రతినిధుల క్యాంపు ఆఫీసులు
- వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు
- కిటకిటలాడిన ఆలయాలు
- ఆనందోత్సహాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం రాత్రి 12 గంటలు కాగానే సంబరాలు చేసుకున్నారు. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోషల్ మీడియా శుభాకాంక్షలతో పోటెత్తింది. ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, క్యాంపు కార్యాలయాలు న్యూ ఇయర్ విస్సెస్ చెప్పే వారితో కిక్కిరిసిపోయాయి. అలయాలకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. పోలీసు ఉన్నతాధికారులు ముందస్తు వ్యూహం ఫలించింది. ఇన్సిడెంట్ ఫ్రీ (జీరో యాక్సిడెంట్, జీరో డెత్)గా సంబరాలు ముగియడంతో హ్యాపీ న్యూ ఇయర్ అని ఆనందం వ్యక్తం చేశారు.









సూర్యప్రతినిధి, ఒంగోలు

కొత్త సంవత్సరం వేడుకలను ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎవరికి వారు ఇల్లు, అపార్ట్‌మెంట్లలోనే సంబరాలను నిర్వహించుకున్నారు. బాణాసంచా కాల్చి, కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సోషల్ మీడియాలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకంక్షలు చెప్పుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు అందంగా రంగురంగుల ముగ్గులు చేశారు.

## కిక్కిరిసిన క్యాంపు కార్యాలయాలు

నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులు, పోలీసులు, కార్యకర్తలతో ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలు కిక్కిరిసిపోయాయి. రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్ రెడ్డి, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వర రావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావులకు పెద్ద ఎత్తున పుష్పగుచ్ఛాలు అందించి న్యూ ఇయర్ విస్సెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు న్యూ ఇయర్ కేకులు కట్ చేశారు. ఒంగోలు రామ్‌నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో...

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో కలెక్టర్‌ను కలిసిన వారిలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, సంతనూతలపాడు శాసన సభ్యులుబి ఎన్ విజయకుమార్, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, అద్దంకి డివిజన్ల ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్, బ్యాగ్స్, ఫ్యాన్లు కలెక్టర్‌కు అందించారు.

## ఒంగోలు టిడిపి కార్యాలయంలో...

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ నివాసంలో 2026 నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అర్ధరాత్రి నుంచి ఈ వేడుకలు మొదలయ్యాయి. డిజే నివాసంతో పాటు ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటాయి. పార్టీ శ్రేణుల మధ్య ఎమ్మెల్యే దామచర్ల న్యూ ఇయర్ కేక్‌కు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. 2026లో ప్రజలందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దామచర్లకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌తో కలిసి ఎమ్మెల్యే దామచర్ల పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికారుల మధ్య కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.










## కనిగిరి అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనకపట్టణంగా మార్చడమే తమ లక్ష్యమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. డాక్టర్ కవితతో పాటు ఎమ్మెల్యే ఉగ్ర ఈ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే ఉగ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఉగ్ర భైరవ వనం ప్రాంగణానికి చేరుకోగా, అప్పటికే శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. భైరవ వనం వైపు వెళ్లే దారి పొడవునా స్వాగత ఫ్లెక్సీలతో పాటు వేడుకల ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడింది. చిన్నారుల కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ట్రాంపోలిన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, జబర్దస్త్ బృందం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళల కోసం గేమ్స్ జోన్, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్క్‌లో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. బొకేలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుకు స్పందించిన ప్రజలు, అధికారులు, కూటమి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్కడ ఏర్పాటు చేసిన హుండీలో తమ వంతు విరాళాలను అందజేశారు. భైరవవనం పార్కులో అధికారులతో కలసి మొక్కను నాటారు. ఈ నూతన సంవత్సర వేడుకలు ఎన్నడూ, ఎవరికీ సాధ్యం కాని వినూత్న రీతిలో నిర్వహించడంపై ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేయడమే కాకుండా వేడుకను ప్రతిబింబించాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఎస్పీ కార్యాలయంలో..

నూతన సంవత్సర సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులు,సిబ్బంది, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రెట్టించిన ఉత్సాహంతో పని చేసేలా సిబ్బందికి స్ఫూర్తి నింపారు. కొత్త సంవత్సరంలో అందరికీ శుభములే కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ పోలీసింగ్ విధానాలు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. గత సంవత్సరం సాధించిన ప్రగతికంటే ఈ నూతన సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. అందరూ సమిష్టి క ృషితో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, సమస్యలతో వచ్చిన బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ వారి పక్షాన నిలవాలని తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామన్న నమ్మకాన్ని కలిగించే విధంగా పోలీసులు పనిచేయాలన్నారు. ఒక పోలీస్ అధికారిగా సమాజంలో మంచి పనులు చేసే గొప్ప అవకాశం ఉందని, మనం చేసే ప్రతి మంచి పని సమాజంపై విశేష ప్రభావం చూపుతుందన్నారు. కావున పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై, వారికి మరింత చేరువయ్యేలా సేవలను అందిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏవైనా సమస్యలు లేదా సూచనలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి, ఎస్పీ శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పర్చూరు అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యం. ప్రజల ఆశీస్సులు, సహకారంతో అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేలాదిమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు అధికారులతో క్యాంప్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గ అభివృద్ధే నా సంకల్పం. ప్రతి అవకాశాన్ని ప్రజల శ్రేయస్సు కోసమే వినియోగిస్తాను. సాగు, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా వెనకడుగు వేయం అని స్పష్టం చేశారు.

## రూ.50 కోట్ల డ్వాక్రా రుణాలు

పేద మహిళల ఆర్థికాభివ ృద్ధే లక్ష్యంగా రూ.50 కోట్ల మేర డ్వాక్రా రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న 160 మందికి వినికిడి యంత్రాలు ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో అందించారు. అనంతరం టీడీపీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసా పత్రాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు.











సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మంత్రి స్వామికి శుభాకాంక్షల వెల్లువ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పాత సంవత్సరాన్ని వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలియచరుస్తూ మండల పంచాయతీరాజ్ అధికారి శేషగిరి రావు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచాయతీరాజ్ ఏఈ శేషగిరిరావు తెలిపారు. వీరితోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే మండల టిడిపి నాయకులు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తూర్పు నాయుడు పాలెం గ్రామంలో మంత్రి నివాసంలో చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో మండల టిడిపి సీనియర్ నాయకులు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, ఎన్.సోమయ్య, డి.సుబ్బారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూ ఇయర్‌లో మెరుగైన ప్రగతిని సాధించాలి

**జిల్లా పోలీసు కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు**

**కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్:నూతన సంవత్సర సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రెట్టించిన ఉత్సాహంతో పని చేసేలా సిబ్బందికి స్ఫూర్తిని నింపారు. కొత్త సంవత్సరంలో అందరికీ శుభములే కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ పోలీసింగ్ విధానాలు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం సాధించిన ప్రగతికంటే ఈ నూతన సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై, వారికి మరింత చేరువయ్యేలా సేవలను అందిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏవైనా సమస్యలు లేదా సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత, కంది రవిశంకర్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాదు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణ్ ముత్యాల, డివిజన్ అధ్యక్షులు, వీర మహిళలు, జనసైనికులు ఉన్నారు.

# 3న ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 3వ తేదీ పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి ఒంగోలులో దక్షిణ బైపాస్ వద్దనున్న పాత జడ్‌పి సమావేశ మందిరంలో జరుగు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొంటారు. 11కి ఒంగోలులో ఏ1 ఫంక్షన్ హాలులో జరుగు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్-2026 నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొం టారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 3.30కి ఒంగోలులో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జరుగు(జీజీహెచ్) వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొంటారు. 5గంటలకు దక్షిణ బైపాస్‌లోని శ్రీగుత్తా వెంకట సుబ్బయ్య కన్వెన్షన్ హాలులో జరుగు ఒంగోలు పార్లమెంటు టి.డి.పి అధ్యక్షులుగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొం టారు. రాత్రి 8గంటలకు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



## వల్లూరమ్మ గుడిలో దామచర్ల దంపతులు ప్రత్యేక పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న వల్లూరు అమ్మ తల్లికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, నాగ సత్యలత వల్లూరమ్మ తల్లికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ బొజ్జ శ్రీనివాసరావు దామచర్ల దంపతులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. దామచర్ల సత్య తల్లిదండ్రులు వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. ఈ సందర్భాగా సత్య తల్లిదండ్రులను దేవాలయ కమిటీ చైర్మన్ బొజ్జ శ్రీనివాసులు శాలువా కప్పి సన్మానించారు.

## మంత్రి డాక్టర్ స్వామి గృహంలో న్యూ ఇయర్ సంబరాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి నాయకులు, కార్యకర్తల మధ్య న్యూ ఇయర్ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు కేకు తినిపించారు. అలాగే నాయకులు మంత్రి డాక్టర్ స్వామికి కేకు తినిపించారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు అధికారులు మంత్రి డాక్టర్ స్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని పలువురు అధికారులు మంత్రి డాక్టర్ స్వామిని కలుసుకొని శాలువా కప్పి పుష్పగుచ్ఛి మిర్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మంత్రి డాక్టర్ స్వామి గృహంలో పండుగ వాతావరణం నెలకొంది.

## గూడూరి ఎరిక్షన్‌బాబుకు ఘన సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు. షేక్. మంజూరు. మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.






## నూతన సంవత్సర వేడుకల్లో వైసిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి వైసిపి కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో మండలానికి చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇంచార్జి దద్దాలనారాయణను కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలో నూతన సంవత్సరంలో వైసిపి శ్రేణులు అన్నివిధాల అభివృద్ధి చెందాలని వైసీపీ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో మరింత కృషి చేసి సమన్వయంగా కలిసి ఉండాలని కోరుకుంటూ వైసిపి శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి జిటిఆర్ శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని హాజీపురం ఫారెస్ట్ ఎకో పార్కు వద్ద నిర్వహించిన ఉత్సవ్ 2026 నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం సుబ్బయ్య, మాసిపోగు ఎర్రయ్య, బెంజి తదితరులు పాల్గొని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెజిబివిలో న్యూఇయర్ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు 2026 నూతన సంవత్సరం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కెజిబివి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థినుల ఆనందోత్సాహాల మధ్య కేక్‌కటింగ్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులకు అవసరమైన అన్నివసతులు కల్పించి దేశంలో ఆదర్శంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్ది విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలను కెజిబివి సిబ్బంది, విద్యార్థినుల సమక్షంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ రోజు బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన 2026 నూతన సంవత్సరం వేడుకలలలో బాపట్ల నియోజక వర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన,బీజేపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ ప్రజలకు,తెలుగుదేశం, జనసేన, బీజేపి శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సారి గౌరవ శాసనసభ్యుల వారి పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు, అధికారులు పూలదండలు,బుకేలకు బదులుగా విన్నుతంగా నోట్ బుక్ లు, పెన్నులు ఇచ్చి గౌరవ శాసనసభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో అభిమానుల సందర్శనార్థం ఏర్పాటుచేసిన నూతన సమావేశంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఆంధ్రయ్య, అల్లం గోపి, జిట్టా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు మధ్య నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ఆవిష్కరించారు.



## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని పలువురు పార్టీ శ్రేణులు వాహనాలలో తరలివె వెళ్లారు. అదేవిధంగా మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శితూ నుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో గుంటూరు తరలి,క్యాంపు కార్యాలయంలో ఆనందబాబుకు పుష్పగుచ్చాలు పూలమాలలు అందించి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ను సాయిబాబా ఆధ్వర్యంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డొక్కు శ్రీనివాసరావులు,ఎడ్ల జయశీలరావు,కంభం సుధీర్,కుంచె వెంకటేశ్వరరావు,అన్వర్ ఆలీ పఠాన్, కొలుసు పోతురాజు,ఆదిన బసవ పున్నయ్య,కొన్నిపాటి లోకానంద్, సుభాని,శంషుద్దీన్ తదితరులు ఉన్నారు.

## టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్‌సి దంపతుల శుభాకాంక్షలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య దంపతులకు పలువురు అభినందనలు తెలిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యన్.సి.మాలకొండయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమపథకాలను మరింతగా ప్రజలకు అందించాలని అదేవిధంగా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు పరిశ్రమల స్థాపన నియోజకవర్గం ఆదర్శంగా అభివృద్ధి చెందాలని ఒంగోలు పార్లమెంట్ పరిధిలో టిడిపి అభివృద్ధికి మరింత కృషిచేస్తామని తెలిపి మండల ప్రజలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాలకొండయ్య తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఇంచార్జి మంత్రి కొలుసు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రజలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఈ నూతన సంవత్సర సందర్భంగా బాపట్ల జిల్లా ప్రజలకు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జిల్లా అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాల లక్ష్యంతో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావనతో పాటు జిల్లా అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపి

బాబా, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ దంపతులు పట్టణంలోని వివేకానంద కాలనీ తన నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో తులతూగాలని, కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళుతుందని ఎన్నో విజయాలను అందుకుందని ఈ కొత్త సంవత్సరంలో కూడా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ కోరారు.

## అధికార లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మూలగాని వారి పాలెం గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ మున్నం భావన్నారాయనరెడ్డి (34) మృతి చెందారు. బీహార్ లోని భారత్ బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద విధుల్లో భాగంగా ఈనెల 30వ తేదీన ఉదయం గుండెపోటుతో చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం జవాన్ను మూలగాని వారి పాలెం లోని స్వగృహానికి తీసుకొని వచ్చారు. గురువారం మూలగానివారిపాలెంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.భావన్నారా యన రెడ్డి మృతి సమాచారం అందుకున్న భార్య భవాని కుమార్తెలు శ్రీజా రెడ్డి (10) ,భవ్య శ్రీ రెడ్డి(6),కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు అందర్నీ కంటపడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జి డి రామచంద్రప్ప, వారి సిబ్బంది ,తాసిల్దార్ ప్రభాకర్ రావు, వీఆర్వో చెంచు పున్నమ్మ, చిన్నగంజాం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పేదల ఆరోగ్య భద్రతకు అండగా సిఎంఆర్ఎఫ్





పర్చూరు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.22,52,634లు చెక్కులను 43 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడే పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



## ఎమ్మెల్యే కందుల నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

సూర్య ప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలషించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం,శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని,దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలను అందించాలనిన్నారు. ఈ వేడుకలలో నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, అనధికారులు, అభిమానులు ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు మండల తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.మాబు సుభాని, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌తేజ్, మండల విఆర్వోలు గురువారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌ను అదేవిధంగా ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన విన్నకోట, ఇనగంటి

బాపట్ల మేజర్ న్యూస్ నూతన సంవత్సర 2026 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పటేల్ నగర్ ఫస్ట్ లైన్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా బాపట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు విన్నకోట సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు ఇనగంటి గాంధీ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఎరిక్షన్‌బాబు




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురు వారం టిడిపి నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబుకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గజమాలతో, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కొత్త సంవ త్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలా షించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చిట్యాల వెంగలరెడ్డి, పోట్ల గోవి ందా, మేకల వలరాజు, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాబు, టిడిపి నాయకులు చేకూరి సుబ్బారావు, ఐటి వింగ్ అధ్యక్షుడు కందుల మల్లికార్జున రెడ్డి, తోట మహేష్ నాయుడు, మంత్రు నాయక్, కందుల నారాయణరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకట కోటయ్య, మస్తాన్ వలి, చేదూరి గంగయ్య, చేదూరి కిషోర్ పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసినటువంటి భారీ కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలషించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఆరోగ్యం,శాంతి వెల్లివిరియా లని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, అనధికారులు, అభిమా నులు ప్రజలు, జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు








దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి నాయకులు లలిత్ సాగర్‌కు మండల టిడిపి శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపిపి ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాచకొండ వెంకట్రావు, బిసి సెల్ సీనియర్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, యం.రమేష్ బాబు, రాష్ట్ర నాటక అకాడమి డైరెక్ట్ బి.ఓబులరెడ్డి, సొసైటీ అధ్యక్షులు సమర వల్లపపేని సుబ్బయ్య, కైపు రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు







ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి టిడిపి శ్రేణులు ఒంగోలుకు తరలి వచ్చారు. పార్టీ శ్రేణులు మధ్య ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ కేక్‌ను కట్ చేశారు.పార్టీ శ్రేణులందరికి నూతన సంవ త్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు.



## నూతన సంవత్సర వేడుకల్లో గంగసాని

పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరాన్ని పట్టణంలోని వైఎస్సార్‌సిపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్‌రెడ్డి కేక్ కట్ చేసి కార్య కర్తలకు తినిపించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన ప్రతి కార్య కర్తకు అభినందనలు తెలిపారు. ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడుతుందని మండలంలో వైఎస్సార్‌సిపిని ప్రజల గుండెల్లో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముం దుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సిపి నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, మిరియం రామారావు, నాగి రసూల్, ఎలిక అచ్చయ్య, గోవిందయ్య, కోడూరి రామ సుబ్బారెడ్డి, శ్రీరామ్ శ్రీను, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్‌థెరిస్సాలో నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఆర్ట్ వర్కర్స్ అండ్ పెయింటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఒంగోలు వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సెయింట్ థెరీస్సా స్కూల్ ప్రాంగణంలో అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు, చీరాల, కాకినాడు, కంభం, పొదిలి, యర్రగొండపాలెం, ఇతర ప్రదేశాల నుంచి చిత్ర కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బండారు త్యాగరాజు పాల్గొని చిత్ర కళాకారులు అందరూ కలసి నూతన సంవత్సరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లాఅధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చెరు తోటి నాగేశ్వరరావు, కమ్మతోటి సురేష్ బాబు, చీరాల అధ్య క్షులు పద్మారావు, కాకినాడు ప్రెసిడెంట్ భాస్కరరావు, మధు బాబు, కంభం నుండి ఖాసిం, పొదిలి శ్యామ్ పాల్గొన్నారు.

## అన్నాక్యాంటీన్‌కు విరాళం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్‌కు రూ. 50వేలు విరాళాన్ని తెలుగు యువత నాయ కుడు అందచేశారు.తాళ్లూరు మండలం తురకపాలెం, మాజీ సర్పంచ్ కుమ్మెత పెద్ద కోటిరెడ్డి కుమారుడు తెలుగు యువత నాయకులు ఓబులరెడ్డి రూ. 50వేలు విరాళాన్ని దర్శి నియో జకవర్గ టిడిపి ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మికి అందచేశారు. ఓబులరెడ్డిని డా.గొట్టిపాటి లక్ష్మితో పాటు టిడిపి నాయకులు కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పలువురు టిడిపి నేతలు అభినందించారు.

## నేటి నుంచి పాస్ పుస్తకాల పంపిణీ

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలో ముందు రీసర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నేటి నుంచి జరగనున్నట్లు తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు తెలియచేశారు. ఈ నెల 2న పికె కండ్రిక, పియం కండ్రిక రూ.3న చిన్న వెంకన్న పాలెం, 5న సిజిసి కండ్రిక, సిసియం కండ్రిక, 6న పెరిదే, 7న చిన్న కండ్లకుంట, 8న గుర్రం పడియ, 9నజిడి కండ్రికలో జరుగుతున్నట్లు తెలియచేశారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర



సియస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నూనత సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. గురు వారం కనిగిరి సమీపంలోని అటవీపార్కు వద్ద జరుగుతున్న నూతన సంవత్సర వేడుకల వేదిక మీద క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహబాబును అభినందించి క్యాలెండర్ ముద్రణ బాగున్నట్లు దేవస్థానం వచ్చు భక్తులకు మరింత సేవలు అందించి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన నాగిశెట్టి



సియస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా టిడిపి రథసారధి డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండ లంలోని వి.బైలు మాజీ సర్పంచ్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య, పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాలకొండయ్య, డా.బి.వెంగయ్య, సారె వెంకట సుబ్బయ్య, దొర తిరుపతయ్య, జమకాల బ్రదర్స్, పలువురు అభిమానులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలసి టిడిపి నేత మన్నేపల్లి



సియస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి పట్టణానికి సమీపంలో అటవీ పార్కులో నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమ సుందరం పలువురు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, జి.హేమసుందరం, యం.మహేంద్ర అన్నారు.

# ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను 100 శాతం సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం శుభ్రంగా ఉండాలన్నదే లక్ష్యమని ఆయన తెలిపారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో స్వచ్ఛం ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాకు మొదటి విడతగా కేటాయించిన 8 ఈ-ఆటోలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు లిస్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతిరోజు చెత్త సేకరణ అనంతరం డంపింగ్ యార్డులకు తరలిం చేందుకు మొదటి విడతగా జిల్లాకు 8 ఈ-ఆటోలు అందాయని తెలిపారు. వీటిని చీరాల, బాపట్ల, పర్చూరు, చెరుకుపల్లి, నగరం, కర్లపాలెం, కరస్పాడు, అద్దంకి మం డ టలాల పరిధిలోని దేవినూతల, వెస్ట్ బాపట్ల, దేవరపల్లి, బలుసుపాలెం, నగరం, సింగర కొండపాలెం, కర్లపాలెం, పామిడిపాడు గ్రామ పంచాయతీలకు పంపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. ప్రభాకరావు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు వివరించిన సలగల

బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అధ్యక్షతన బాపట్ల లో గురువారం విలేకరుల సమావేశం టీచర్స్ కాలనీలోని తన నివాసంలో జరిగింది.ఈ సమావేశంలో సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలు సూపర్ హిట్ కొట్టేందని కొన్ని ఆడారు, కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం 26 నుండి 28 కి పెరగనున్న జిల్లాల సంఖ్యని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనంతగా కూటమి ప్రభుత్వం ఏపీ ని అభి వృద్ధి పదంలో నడుపుతుందని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ, మద్దాల ముసలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫరీద్ మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఎడ్ల బండి లాగుడు పోటీలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం బోయినవారి పాలెం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలు రాధా ఎడ్ల బండి లాగుడు పోటీలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. పశుపోషకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు.ఈ పోటీల్లో పలు ఎడ్ల జతలు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. గ్రామీణ సంప్రదాయాలకు ఈ కార్యక్రమం అద్దం పట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరిన ఉప్పాల వీరాస్వామి,ఉసికాయల శ్రీనివాసరావు,ఈవూరి వెంకట రామయ్య,సూరగాని బుజ్జి ఉప్పాల సాయిరాం, దామర్ల స్వాములు, వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆరు తెలిపారు.

## గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లెలో ఈ నెల 8 తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రేపల్లెలోని ఎంసీఏ హాల్లో గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ 9 నుంచి 16 సంవత్సరాల ఆడపిల్లలకు ఉచితంగా శిబిరం నిర్వహించబడు తుందని వైద్యులు గురువారం తెలిపారు.అత్యంత ఖరీదైన ఒక డోస్ నాలుగు వేల రూపాయల ఖరీదైనదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విశిష్ట కృషితో ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ వారు గుంటూరు రోటరీ క్లబ్ ,గుంటూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో రేపల్లె రెడ్ క్రాస్ ద్వారా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె మెడికల్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్తంగా ఆర్గనైజ్ చేస్తున్నారు. వెయ్యి డోసులు ఇవ్వడం జరుగుతుందని ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 620000 స్త్రీలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు .సుమారు 348000 మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా స్త్రీలకు నాలుగు స్థానంలో ఉంది. మనదేశంలో బాలికలకు 9 నుంచి 16 సంవత్సరాలకు ఈ వ్యాక్సిన్ రెండు డోస్ 6 నెలల తేడాతో చేస్తే సర్వైకల్ క్యాన్సర్ రాదు. అత్యంత ఖరీదైన వ్యాక్సిని రేపల్లె ప్రాంతం ప్రజలకు అందజేస్తున్న గుంటూరు రోటరీ క్లబ్ వారిని, రెడ్ క్రాస్ వారిని మంత్రివర్యులు అభినందించారు. రెండవ డోసు ఆరు నెలల తర్వాత ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ బి రాజేంద్రప్రసాద్ ఎంసీఏ అధ్యక్ష ,కార్యదర్శులు కోగంటి రత్నాకర్, పర్చూరు శ్రీనివాసరావు డాక్టర్ ముమ్మలనేని రమేష్, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామక ృష? ,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి మూల కారకమైన మూల కారకమైన వడ్లమన్ రవి కి ఐఎంఏ ,ఎంసీఏ తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## కాపు ఒంటరి మహిళకు ఆర్థిక తోడ్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం నందు కాపు సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కాపు ఒంటరి మహిళలకు గురువారం ఆర్థిక తోడ్పాటు అందించడం కోసం కుట్టు మిషన్లు, గ్రైండర్లను మాజీ ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ చేతుల మీదగా అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా టడుతూ ఎటువంటి సపోర్ట్ లేని ఒంటరి మహి టళలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లను అందించడం వల్ల వారు స్వశక్తితో ఎవరి అవసరం లేకుండా బ్రతుకగలరు అన్నారు . అంతే కాకుండా వారికి కొంతవరకు ఆర్థికంగా తోడ్పాటు ఉంటుందని వారు ఈ చిన్న సహా యం వల్ల కొంతవరకు కుటుంబ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాపు సేవా సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## 2026లో ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**



బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికీ మరియు ప్రజలకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు.గత సంవత్సరం మొంథా తుఫాను సమయంలో పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా స్పందించడం వల్ల 25 మంది ప్రాణాలను రక్షించగలిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే, సైబర్ నేరాల విచారణ, ప్రజా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతపై పోలీసులు గట్టిగా దృష్టి సారించారని తెలిపారు. జిల్లా డీఎస్పీలు, సీఐ లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ గణేష్‌కు శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ ఈవూరు గణేష్‌కు వైఎస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కేశవరప్పాడులో పాస్ పుస్తకాల పంపిణీ



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కేశవరప్పాడులో గ్రామంలో శుక్రవారం గ్రామసభ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ నాగరాజు గురువారం తెలిపారు. ఈ గ్రామసభ నందు రైతుల పొలాలకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు రైతులు గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## శక్తి టీమ్ పనితీరుపై డిఎస్పీ మొయిన్ ప్రశంసలు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్‌లో శక్తి టీమ్ సభ్యులు ఎస్సై హరిబాబు, మహిళా ఏఎస్సై టి. శివకుమారి, పిసి సుబ్బారావు, మహిళా కానిస్టేబుళ్లు సునీత, ధనలక్ష్మిలను డిఎస్పీ మొయిన్ ప్రత్యేకంగా అభినందించారు.శక్తి టీమ్ ఏర్పాటు తర్వాత నేరాలు, ఈవ్‌టీజింగ్, పిల్లల కిడ్నాప్ ఘటనలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఆపద సమయంలో మహిళలకు రక్షణ కల్పించడం, ఫ్యామిలీ కౌన్సిలింగ్ అందించడం ద్వారా శక్తి టీమ్ సమాజంలో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొస్తోందన్నారు.ముందు రోజుల్లో కూడా మరింత సమర్థంగా పనిచేసి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌కు మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేశారు.నూతన సంవత్సర సందర్భంగా శక్తి బృందం సభ్యులు, పోలీసు సిబ్బంది డిఎస్పీ మొయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

చీరాల మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలను ప్రజా వేదిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే మాలకొండయ్య చేస్తున్న కృషి ప్రశంసనీయమని గుమ్మడి ఏసురత్నం పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. నూతన సంవత్సరంలో మరింత ప్రజాపక్ష పాలన కొనసాగించాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖండ-2 ఉచిత సినిమా ప్రదర్శన

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పార్వతీ టాకీస్ నందు "అఖండ -2 తాండవం" సినిమా భట్టిప్రోలు మండల ప్రజలందరికీ ఉచిత సినిమా ప్రదర్శన శ్రీ పార్వతి టాకీస్ లో 2,3,4 తేదీలలో నాలుగు షోలను ఉచితంగా ప్రదర్శింపబడునని కాళంగి పాండురంగారావు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ అవకాశం శుక్ర,శని, ఆది వారాలలో మాత్రమేనని,ఈ ప్రత్యేక ప్రదర్శన మండలంలోని ప్రజలు, పరిసర గ్రామాల అందరికీ ఏర్పాటు చేయబడినదన్నారు.ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా మరియు మీ ఇరుగు పొరుగు వారికి కూడా తెలియచేసి,అందరూ ఆ సినిమాలోని గొప్పతనాన్ని అర్థం చేసుకోగలరని కోరారు.నాలుగు షోలు లలో మీకు అవకాశమున్న షోకు రావచ్చునన్నారు.థియేటర్ వద్ద ఎవరిని ఏమి అడగనక్కరలేద ని,డైరెక్ట్‌గా లోపలకు వెళ్లి థియేటర్లో కూర్చోవటమేనన్నారు. బాల్కనీ నిండిపోతే,క్రింద కుర్చీలలో కూర్చోవచ్చునని వారు తెలిపారు.సినిమా ప్రదర్శన వేళలు:ఉదయంషో గం 11.30 లకు,మ్యాట్నీ షో గం 2.30లకు,రాత్రి ఫస్ట్ షో గం 6.30 లకు,సెకండ్ షో గం 9.30 లకు ప్రదర్శించబడతాయని వారు పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## దివ్యాంగునికి వీల్‌చైర్ పంపిణీ చేసిన ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అనాథ దివ్యాంగ విద్యార్థికి ఆరువేల రూపాయలు విలువ చేసే వీల్ చైర్ పంపిణీ కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ తన సొంత ఖర్చుతో అనాథ దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పైడిపాడు హెచ్‌ఎం లక్ష్మీనారాయణ రూ.1000లు, రెడ్డిపాలెం హెచ్‌ఎం విజయలక్ష్మి రూ.500లు, వావిలేటిపాడు హెచ్‌ఎం వి.బ్రహ్మయ్య రూ.500లు ఈ అనాథ విద్యార్థికి బహుకరించినట్టు ఎంఈఓ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఐ కోఆర్డినేటర్ సంజీవరావు, ఎమ్మెస్ కోఆర్డినేటర్ షరీఫ్, మహేష్, నరసయ్య పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి నేత మన్నేపల్లి జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలను గురువారం మండల టిడిపి కార్యాలయంలో అభిమానుల హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల టిడిపి సీనియర్ నేతగా మన్నేపల్లి శ్రీనివాసులు టిడిపి అభివృద్ధికి చేస్తున్న కృషి అదేవిధంగా సమాజ ప్రజాసేవలు మరింతగా చేయాలని ప్రజల ఆశీస్సులతో ఉన్నతస్థాయిలో రాణించాలని కోరుకుంటూ మన్నేపల్లి శ్రీనివాసులుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అదేవిధంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, గ్రంది హేమసుందరం, అబ్దుల్లా, ఆర్.కె.వలి, పోకల మాల్యాద్రి, మహేంద్ర, ఆర్.వి.ప్రసాద్ పలువురు అభిమానులు పాల్గొన్నారు.



## సాయిబాబాకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భంగారాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాను భట్టిప్రోలు గ్రామానికి చెందిన పలువురు పార్టీ శ్రేణులు,అధికారులు 2026 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యడ్ల జయశీలరావు,డోక్కు శ్రీనివాసరావు లు,కంభం సుధీర్, అన్వర్ ఆలీ పఠాన్,ఆదిన బసవపున్నయ్య,గాత్రం బావన్నారాయన,కనపర్తి వెంకయ్య, శివనాగేశ్వరరావు,వడ్లమూడి నాగేశ్వరరావు,బుజ్జి,కుంచె వెంకటేశ్వరరావు తదిత నాయకులు, అధికారులు,అభిమానులు పాల్గొన్నారు.

## బాలింతలకు బ్రెడ్ పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: 2026 నూతన సంవత్సరం సంటదర్భంగా చీరాల నియో జటకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు ప్రజలందరికీ సుఖసంతోషాలు, మంచి జరగాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




బాపట్ల జిల్లా ప్రజలందరికీ, అధికారులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ బంగ్లాలో లిమీట్ అండ్ గ్రీట్‌లి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, జిల్లా అభివ ృద్ధిలో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించారు. కలెక్టర్‌ను కలిసిన పలువురు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర సామగ్రిని అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 2026 సంవత్సరానికి సంబంధించి జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యుటిఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, స్వఛ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేత



వేటపాలెం, మేజర్‌న్యూస్ : విధులను పరిశుభ్రంగా నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు స్వయంగా కూడా శుద్ధంగా ఉండాలన్న ఉద్దేశంతో తమవంతు సహకారం అందిస్తున్నట్లు బాలాజీ కాంప్లెక్స్ అధినేత పరణం అంజన్ కుమార్ తెలిపారు. గురువారం నూతన ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా వేటపాలెం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆయన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా అంజన్ కుమార్ మాట్లాడుతూ, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తన తండ్రి కీర్తిశేషులు పరణం బాలాజీ రావు నాయుడు, తల్లి సావిత్రి దేవి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నరసింహారావు, రాంబాబు, సీతారామయ్య, కిష్ణు, సుబ్బమ్మ, కొట్టి రెడ్డి తదితరులు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అన్న సతీష్‌ను కలిసిన వివిధ పార్టీ నేతలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సంతోషంగా స్వచ్ఛంగా ఈ నూతన సంవత్సరంలో జీవించాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో తులతూగాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు అన్నావ్ సతీష్ ప్రభాకర్ అన్నారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను ఆయన నివాసం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు పార్టీలకతీతంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భగా అన్నో సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలందరూ పార్టీలకతీ తంగా కలిసి మెలిసి మెలగాలని అందరూ ఆర్థికంగా ఎదగాలని 2026 నూతన సంవత్స రంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. టీచర్స్ అసోసియేషన్ యుటిఎఫ్ అధ్యక్షులు వినయ్ తోటి ఉపాధ్యాయులతో కలిసి అన్నం సతీష్ ప్రభాకర్ కు నూతన క్యాలెండర్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎం ఎస్ ఆర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గం లో ప్రతి ఒక్కరు నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ఆ దేవాది దేవుని దీవెనలతో ముందుకు సాగాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు కోరారు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఆయన కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ విందు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరు లక్ష్య సాధనకు కృషి చేయాలని సమయాని సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించాలని మోపిదేవి కోరారు ఈ కార్యక్రమంలో మోపిదేవి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీనివాసరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కే డబ్ల్యు డి ప్రాజెక్ట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావును గురు వారం పరిధిలోని తాత్కాలిక లస్కర్లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పంతాని మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు సాగునీరు అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన తెలిపారు.



## అనగానికి దేవుని దీవెనలు

రేపల్లె, మేజర్‌న్యూస్: నూతన ఆంగ్ల సంవత్సరము సందర్భంగా ఇసుకపల్లి గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు అర్చక స్వామి శ్రీనివాస శర్మ అరవపల్లి బాల కోటేశ్వర స్వామి వారి ధర్మకర్త కొమ్మూరు సత్యనారాయణ శర్మ, వెంకటేశ్వరరావు లు కలసి అర్చక స్వామి వారి చే రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అయినా టిడిపి సీనియర్ లీడర్ అనగాని శివప్రసాద్‌ని కలిసి స్వామివారి దివ్య ఆశీస్సులు ఇచ్చి నూతన సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కావల సిన శక్తి యుక్తి ముక్తి స్వామివారు వీరికి ప్రసాదించాలని కోరుతూ దివ్య ఆశీస్సులు అందజేసినారు.



## జార్జి అటానమస్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం జార్జ్ గెస్ట్ హౌస్‌లో ప్రిన్సిపాల్, డీన్ అకాడమిక్‌లు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది మాజీ మంత్రి విద్యా సంస్థల సాంకేతిక సలహాదారు డాక్టర్ డాక్టర్ అదిమూలపు సురేష్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, హెచ్‌ఓడిలు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బీచ్ కబడ్డీ జట్టుకు చినగంజాం క్రీడాకారులు

చిన్నగంజాం మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఖేలోఇండియా బీచ్ గేమ్స్ భాగంగా జరిగే బీచ్ కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టులో చినగంజానికి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు . మూలగాని వారి పాలెం కు చెందిన, కే .వెంకటేష్, చిన్నగంజానికి చెందిన జి .లక్ష్మణ్ ఎంపికయ్యారు. ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు దాద్రా నగర్ మరియు దామన్ డియు జిల్లాల్లో నిర్వహించనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బాలకోటేశ్వర స్వామి స్పోర్ట్స్ క్లబ్ కోచ్ మరియు అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, గిరిబాబు వీరిని అభినందించారు.

# టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. 2026వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అనగాని శివ ప్రసాద్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త ఏడాది నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, అభివృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. వేడుకలకు విచ్చేసిన వివిధ శాఖల అధికారులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని కోరారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సామాన్య ప్రజలను ఆయన ఆత్మీయంగా పలకరించారు. పూలమాలలు, శాలువాలతో శివప్రసాద్ ను కార్యకర్తలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సుందరంగా తీర్చిదిద్దుతున్నారని ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ కే సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కొత్త సంవత్సరంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఒకరినొకరు గౌరవించుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అనగాని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండుప్రోలు పిచ్చయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కొండయ్యకు శుభాకాంక్షలు తెలిపిన మల్లిరామకృష్ణ

చీరాల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, కూటమి నాయకులు, అలాగే టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రామకృష్ణ, షేక్ సుభాని పాల్గొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మరియు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండలంలోని తాటిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన గాదే అనంతలక్ష్మి(52) మరణానంతరం నేత్రదానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వారికి సమాచారం అందజేయడంతో. ఆస్పత్రి వైద్యులు అనంత లక్ష్మి కార్యాయాల సేకరించి శంకర్ కంటి ఆసుపత్రి తరలించారు. అనంతలక్ష్మి. మరణానంతరం. నేత్రదానానికి. సుముకుత చూపించిన. కుమారుడు రాజశేఖర్ రెడ్డి కోడలు రాజ్యలక్ష్మి కుమార్తె లావణ్య అల్లుడు పిచ్చిరెడ్డిని శంకర్ కంటి ఆసుపత్రి. వైద్యులు.రోటరి క్లబ్ సభ్యులు. గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు అధ్యక్షుడు బలగం కోటేశ్వరరావు, కోశాధికారి గోరంట్ల నాగేశ్వరరావు, సెక్రెటరీ రాఘవరెడ్డి,మేకల రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు .



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆవుల అశోక్

వేటపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవను వేటపాలెం టీడీపీ యువ నాయకుడు ఆవుల అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల అశోక్ నక్కల రాఘవకు శాలువా కప్పి సత్కరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు నివాసం వద్ద గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసినటువంటి 800 కిలోల కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలషించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలను అందించాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు శుభ ఫలితాలు అందాలని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రజానీకానికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, అనధికారులు, అభిమానులు, ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని హర్షాతిరేకాలతో స్వాగతం

పర్చూరు, మేజర్ న్యూస్: డిసెంబర్ 31 అర్ధరాత్రి12 గం: గడియారం మోగగానే ప్రజలు పాత సంవత్సరానికి వీడ్కోలు, పలుకుతూ నూతన సంవత్సరాన్ని హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు గడిచిన సంవత్సరపు తీపి జ్ఞాపకాలు, చేదు అనుభవాలు మిగిల్చినా, వ్యక్తిగతంగా, సామాజికంగా ఎన్నో అనుభవాలను జయాలు . అపజయాలు ఎదురైన కష్టాలు నష్టాలు జీవితానికి నేర్పిన పాఠాలు కుటుంబాలతో గడిపిన మధుర క్షణాలు, స్నేహితులతో పంచుకున్న గడచిన సంత్సర జ్ఞాపకాలు, నూతన సంవత్సరంలో ఆశలు, ఆశయాల నూతన సంత్సరం ప్రారంభంతో ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని సంకల్పించగా, ఉద్యోగులు కెరీర్‌లో అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నారు. ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. నగరాలు, గ్రామాల్లో దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు భక్తులతో నిండిపోయాయి. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ, ఆనందాన్ని పంచుకున్నారు . మొత్తంగా, పాత సంవత్సరాన్ని అనుభవాల పుస్తకంగా మూసివేసి, నూతన సంవత్సరాన్ని ఆశలతో నిండిన కొత్త అధ్యాయంగా ప్రారంభించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. రాబోయే సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, విజయాలు తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## ఎమ్మెల్యే వేగేశనకు మాడా శుభాకాంక్షలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజును నూతన సంవత్సరం సందర్భంగాతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు నల్లమోతువారిపాలెం గ్రామ నాయకులతో కలిసి గజమాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,చింతాయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ మద్దిబోయిన తిరుపతయ్య,తోట వాసు తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల N.R.& P.M. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రౌండ్‌లో కేక్ కట్ చేసి, శ్రీకృష్ణ గోశాలకు రూ. 1,000 నగదు అందజేశారు. అలాగే 115 మంది వాకింగ్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నారాయణను పరామర్శించిన ముత్తుముల కృష్ణ కిశోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో కసెట్టివారి వీధిలో నివాసం ఉంటున్న నటుకుల లక్ష్మీ నారాయణ(82) ఎఅనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం తెలిపారు. వీరితో పాటు తుమ్మలపెంట వెంకట సుబ్బయ్య, మునగనూరి రామక్రిష్ణ, తుమ్మలపెంట సురేష్, నటుకుల శ్రీను, పొట్టి సుబ్బయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొని పరామర్శించారు.



## ఎమ్మెల్యే ముత్తుములకి నూతన శుభాకాంక్షలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు, నల్లబోతుల వెంకట రంగయ్య కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా జనసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకుడు విన్నకోట సురేష్ కు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బాపట్ల పట్టణం పటేల్ నగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, పార్టీ అభిమానులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై విన్నకోట సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజే శారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల అనంతరం, రైలుపేటలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపం సమీపంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జనసేన పార్టీ నినాదాలతో వేడుకలు పండుగ వాతావరణంలో సాగాయి. ఈ



వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మరియు తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసికుమారి, జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ పట్ల మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ, ప్రజలందరికీ నూతన సంవత్సరం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, అభివృద్ధితో నిండిన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం, అని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మిక నేతలు, పలు నాయకులు, పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గ్రామ స్థులతో కలిసి ఉత్సాహంగా నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కార్యక్రమాన్ని ఆనందో టత్సాహాలతో ముగించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి ఆంజనేష్, పసుపులేటి మహేష్, గోపాలం బుజ్జి, గోపాలం లక్ష్మీనారాయణ, తిరుమలశెట్టి దయాసాగర్, కొక్కిర్యాల రాజేంద్ర చైతన్య, చిలకల సురేంద్ర బాబు, పూల శ్రీనివాస్, దండుప్రోలు కిషోర్, కొత్రా నాని, తాడి కిరణ్, కూచిపూడి దయాసింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇక కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నూతన సంవత్సర వేడుకలు

వేటపాలెం మేజర్ న్యూస్ : చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం టీడీపీ మండల యూత్ అధ్యక్షుడు నాగు, నాయకులు అచ్చం శెట్టి భానుమూర్తి, సాయిని లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి జీడిపప్పు దండ వేసి బుకే అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## అనాధాశ్రమ విద్యార్థులకు సహాయ సామగ్రి పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏఎస్, సతీమణి భూమిక చంద్రలాలితో కలిసి బాపట్లలోని శారా పెయిత్ ఫౌండేషన్ అనాధాశ్రమ పాఠ శాలను సందర్శించి విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ విద్యార్థులు ధైర్యంగా చదువులో ముందుకు సాగాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.




## రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏఎస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించే బ్యానర్లు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ రహదారి భద్రత మాసోత్సవాలు జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ప్రమాదాల సంఖ్యను జీరోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. రవాణా, పోలీస్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్, ఆర్టీసీ, నేషనల్ హైవేస్, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి పరందామ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో విజయమ్మ, డీఎస్పీ జగదీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ వినోద్ కుమార్ ఎంపిడిఓ అద్దూరి శుభాకాంక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ,శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, డి ఎల్ డి ఓ సిహెచ్ విజయలక్ష్మి ను మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు,నోట్ పుస్తకాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు బనవుడి శ్రీనివాసరావు, డి.పద్మావతి, సూపరింటెండెంట్ రజని,మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాలికలు చదువుతో పాటుగా క్రీడలలో రాణించాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాలికలు డిగ్రీ వరకు చదివి ఆర్థికంగా ఎదిగిన తర్వాతే వివాహం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. గురువారం రాత్రి చీరాల మండలం, బుర్లవారి పాలెం గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగాబాలికలకు నోట్‌బుక్స్, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి, డీఈఓ శ్రీనివాస్ రావ్ కూడా ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి అన్నారు. ప్రస్తుతం భారత దేశంలోని మహిళల టీమ్ వరల్డ్ కప్ గెలిచిన నేపథ్యంలో, మీరు కూడా క్రికెట్, చెస్, స్కిప్పింగ్ వంటి ఆటల్లో



ప్రతిభ చూపాలని సూచించారు. అలాగే, సమయం వృధా చేయకుండా బాగా చదివి, మంచి మార్కులతో పాస్ కావాలని కోరారు. కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి మాట్లాడుతూ, బాలికలు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ అన్నంకు తాండ్ర శుభాకాంక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ను వారి స్వగృహంలో నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ ,మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు గురువారం మాజీ సైనికులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలోబాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ



సైనికులు తోట దుర్గారావు, ఏమినేని హరిబాబు, కృష్ణ కిషోర్, అబ్దుల్ రజాక్, రాయపూడి శ్రీనివాసరావు, కొలసాని వేణుగోపాల్, వెంకట కృష్ణారెడ్డి, బోలగాని శ్రీనివాసరావు, బసివి రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## గుంటూరు రేంజ్ ఐజీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

నూతన సంవత్సరం సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ ఐపీఎస్ ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు సేవల్లో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తూ,



ప్రజల భద్రత కోసం నిరంతర కృషి కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ఎస్సై జనార్ధన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వేటపాలెం మండల రజక అభివృద్ధి సంఘం కార్యవర్గ సభ్యులు వేటపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఎస్సై జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిర్వర్తిస్తున్న సేవలను వారు అభినందించారు.



ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బొమ్మిడి రామకృష్ణ

నిజాంపట్నంమేజర్‌న్యూస్: 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు, టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ను రేపల్లెలో ఘనంగా సత్కరించారు. అలాగే బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మలను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, నాయకులు నాయుడు నరసింహామూర్తి, కన్నా నరసింహారావు, కన్నా నాగరాజు (సిద్ధాంతి) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీకి ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్‌ను గురువారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీజీపీకి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీకి ఎస్పీ శుభాకాంక్షలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ విజయవాడలోని ఏపీ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో అదనపు డీజీపీ మహేష్ చంద్ర లడ్డా ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

సూర్య
www.suryaa.com



## రేణింగవరంలో ఘనంగా రాష్ట్రస్థాయి పొట్టేళ్ల బలప్రదర్శన





పంగులూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొరెడ్డి ఓబుల్ రెడ్డి, రేణింగవరం యాదవ యువత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పొట్టేళ్ల బల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పొట్టేళ్ల పోటీలో పాల్గొన్నారు. పోటాపోటీగా పొట్టేళ్ల బల ప్రదర్శన జరిగింది. ఈ పోటీలను చూడ్డానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పశువుల పోషకులు రైతులు తరలివచ్చారు. ఉత్కంఠకర పోటీలో కాకు మాను బాలకృష్ణ పొటేలు కు మొదటి బహుమతి సాధించి, బహుమతి ప్రదాత బో రెడ్డి ఓబుల్ రెడ్డి ద్వారా 50116 బహుమతిని పొందారు. రెండవ బహుమతి శివరాత్రి రాములు, ఎర్రిబోయిన శేషయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు అందించగా 30,116 రూపాయలను మేద మెట్ల రవి అందుకున్నారు. తృతీయ బహుమతి 20116బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు అందించగా కొనెదన మణి గెలుపొందారు. చతుర్థ బహుమతి మొరబోయిన లక్ష్మయ్య 10116 అందించగా గంగమ్మ తల్లి రేణింగవరం వారు గెలిపొందారు. ఈ పోటీలను చూడడానికి పలు గ్రామాల నుంచి భారీగా ప్రజలు వచ్చారు. విజేతలకు రేణింగవరం నాయకులు బొరెడ్డి ఓబుల్‌రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి నాగేశ్వరరావు, శివరాత్రి వీరయ్య, ఎర్రిబోయిన రామారావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముప్పవరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుక



పంగులూరు, మేజర్ న్యూస్: నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అద్దంకి నియోజవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్ రావు అన్నారు.ముప్పవరం లో ఎస్సీ కాలనీ లో చర్చి లో నూతన సంవత్సర వేడుకలలో ముఖ్యఅతిథిగా గరిమిడి జగన్ మోహన్ రావు పాల్గొన్నారు . న్యూ ఇయర్ కేకును కట్ చేసి పాస్టర్‌కు, ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్, చిన్నారులు అందరూ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఎరిక్షన్‌బాబు




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురు వారం టిడిపి నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబుకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గజమాలతో, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కొత్త సంవ త్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలాషించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చిట్యాల వెంగలరెడ్డి, పోట్ల గోవిందు, మేకల వలరాజు, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాబు, టిడిపి నాయకులు చేకూరి సుబ్బారావు, ఐటి వింగ్ అధ్యక్షుడు కందుల మల్లిఖార్జున రెడ్డి, తోట మహేష్ నాయుడు, మంత్రు నాయక్, కందుల నారాయణరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకట కోటయ్య, మస్తాన్ వలి, చేదూరి గంగయ్య, చేదూరి కిషోర్ పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసినటువంటి భారీ కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలషించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఆరోగ్యం,శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, అనధికారులు, అభిమానులు ప్రజలు, జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి లక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు








దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి నాయకులు లలిత్ సాగర్‌కు మండల టిడిపి శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేదగం వెంకటేశ్వర్లరెడ్డి, వైస్ ఎంపిపి ఐ.వెంకటేశ్వర్లరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాచకొండ వెంకట్రావు, బిసి సెల్ సీనియర్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, యం.రమేష్ బాబు, రాష్ట్ర నాటక అకాడమి డైరెక్టర్ బి.ఓబులరెడ్డి, సొసైటీ అధ్యక్షులు సమర వల్లపపేని సుబ్బయ్య, కైపు రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు







ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి టిడిపి శ్రేణులు ఒంగోలుకు తరలి వచ్చారు. పార్టీ శ్రేణులు మధ్య ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ కేక్‌ను కట్ చేశారు.పార్టీ శ్రేణులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర



సియస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నూనత సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. గురు వారం కనిగిరి సమీపంలోని అటవీపార్కు వద్ద జరుగుతున్న నూతన సంవత్సర వేడుకల వేదిక మీద క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహాబాబును అభినందించి క్యాలెండర్ ముద్రణ బాగున్నట్లు దేవస్థానం వచ్చు భక్తులకు మరింత సేవలు అందించి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన నాగిశెట్టి

సియస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా టిడిపి రథసారధి డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండ లంలోని వి.బైలు మాజీ సర్పంచ్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య, పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాలకొండయ్య, డా.బి.వెంగయ్య, సారె వెంకట సుబ్బయ్య, దొర తిరుపతయ్య, జమకాల బ్రదర్స్, పలువురు అభిమానులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలసి టిడిపి నేత మన్నేపల్లి

సియస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి పట్టణానికి సమీపంలో అటవీ పార్కులో నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండలం టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమ సుందరం పలువురు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు,జి.హేమసుందరం, యం.మహేంద్ర అన్నారు.

## సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



సంతమాగులూరు మేయర్‌న్యూస్: సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తేల్లప్రోలు రమేష్ సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను మండలంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తేల్లప్రోలు రమేష్ బాబు కుందుర్రు లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు ప్రజా సమస్యలను అధికారులకు చేరవేయడంలో సమస్యలను పరిష్కరించడంలో సూర్య పత్రిక ముందుకు దూసుకుపోతు న్నదని ఈ సందర్భంగా రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బోడెపూడి రామారావు రావులపల్లి వెంకయ్య గాలి లక్ష్మీనారాయణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.